## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, హన్వా ఎంపీటీసీ పెంటారెడ్డి, సంఘం రాష్ట్ర కార్యదర్శి డి నరసింహులు ,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి మహబూబ్నగర్ పార్లమెంటు సమన్వయకర్త సంపత్ కుమార్ పార్టీ కండువాప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో అందరూ కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ నియోజక వర్గాలను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కానుకగా ఇవ్వాలని సూచించారు అందుకు కార్యకర్త కలిసిమెలిసి పనిచేసే గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎంపీ వెంకటేష్ ,సిరాజ్ కాద్రి వేముల కృష్ణయ్య ,మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# నవతెలంగాణ 1

సమగ్ర తెలుగు దినపత్రిక

# మహబూబ్‌నగర్

మంగళవారం | ఏప్రిల్ 16, 2024 | www.navatelangana.com


## నగదు పట్టివేత



నవతెలంగాణ- బాలానగర్

కర్నూలు జిల్లానంద్యాల అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా హైదరాబాద్ నుంచి నంద్యాల వెళుతున్న గుండమల్ల నాయక్ లక్ష 10 వేలు బాలానగర్ ఎస్ఐ త్రిపాఠి సోమవారం జాతీయ రహదారి చెక్ పోస్ట్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. అనం తరం నింది తుని పలు ప్రశ్నలు వేయగా తన సొంత డబ్బులే ఊరికి తీసుకెళు న్నానని చెప్పడంతో ఆధారాలు చూపాలని ఎస్ఐ తెలిపారు.

## బీజేపీపై బీసీలు, ఎస్సీలు తిరగబడాలి

- ఊరించే ఊరించే ఉసురుమనిపించిన బీజేపీ బడ్జెట్
- కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ సంపత్ కుమార్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

బీజేపీ ప్రభుత్వం బీసీ ప్రధానమంత్రి గత పది సంవత్సరాలగా బీసీలకు ఎస్సీలకు చేసిన అన్యాయంపై ఆ వర్గాల ప్రజలు తిరగబడాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జి సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం బీసీ గణాంకన, ఎస్సీ వర్గీకరణ చేయడంలో ఘోరంగా విఫమైందన్నారు.బీజేపీ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు అన్యాయం జరుగుతుందని గగ్గోలు పెడుతున్న మందకృష్ణ మాదిగ వర్గీకరణ పై మాట కూడా మాట్లాడని బీజేపీ ప్రభుత్వం తీరును ఎలా చూస్తారని ఆయన ప్రశ్నించారు. మూడోసారి బీజేపీ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో గురించి ఉసురుమనిపించేలా ఉందని వారు అన్నారు. ఎక్కడ ఆ మేనిఫెస్టోలు తెలంగాణ రాష్ట్రానికి దేశంలోనే వెనుకబడిన పాలమూరు జిల్లాకు నిధులు ఇస్తామని ప్రకటించక పోవడం అన్యాయమన్నారు. గత పది సంవత్సరాలుగా రాజకీయ పార్టీలు ప్రజల డిమాండ్ గా ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కనీసం జాతీయ హోదా అంశం కూడా చేర్చలేదని వారు అన్నారు. ఇక్కడ పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ ఏ ముఖం పెట్టుకొని ప్రజల దగ్గర ఓట్లు అడు గుతాదని వారు ప్రశ్నించారు. దేశంలో పదిమంది బడా పారిశ్రామికవేత్తల అనుకూలమైన బడ్జెట్ అనే వారు తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరోగ్యానికి ప్రకటించి ప్రజా సంక్షేమ పాలన జరుగుతుందని తెలిపారు. నారాయణపేట జిల్లాలో జరుగుతున్న జన గర్జనలో రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన ముదిరాజులకు అగ్ర పీఠం వేసేందుకు ముఖ్య మంత్రి ప్రకటన చేస్తున్నారని తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో చల్లా వంశీ చందర్ రెడ్డి అత్యధిక భారీ మెజార్టీతో గెలుస్తున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, సురేందర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి, సత్తార్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్కిల్డెవలప్మెంట్ సెంటర్లు

- రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

నిరుద్యోగ క్రిస్టియన్ మైనార్టీ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లతో మెరుగైన శిక్షణ అందజేసి ఉద్యోగవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ కన్వెన్షన్ హాల్లో రక్షణ దుర్గం, జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దైవ సేవకుల సహవాసం ఉమ్మడి జిల్లా వేదిక సమావేశంలో దీపక్ జాన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాలను క్రైస్తవం సమాజం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే పెద్ద పరిశ్రమలవారితో మాట్లాడడం జరిగిందని, శిక్షణ అనంతరం ఉద్యోగవకాశాలు కల్పిస్తామని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం రుణాలు ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. చర్చిలు, పాస్టర్లు, క్రైస్తవులకు భద్రతా విషయంలో ప్రతి జిల్లాలో ఒక టీమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాస్టర్లకు గౌరవవేతనం ఇచ్చే అంశం అసెంబ్లీ మేని ఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. పాస్టర్లకు ఎంతమేరకు గౌరవవేతనం ఇవ్వాలనే దానిపై ఆలోచిస్తున్నట్లు, కచ్చితంగా అందజేస్తామని తెలిపారు. పాస్టర్లకు జీవిత బీమా ఇన్సురెన్స్ కల్పిస్తామని, ఈ మేరకు సీఎం దృష్టికి తీసుకెళుతామన్నారు. పాస్టర్ రెవరెండ్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషికి సమస్యలు ఉంటాయని. దేవునివైపు చూస్తూ ముందుకు వెళితే ప్రతి సమస్య తేలికగాను, మార్గం సులభంగాను అనిపి స్తుందన్నారు. అనంతరం ఎంబీ కన్వెన్షన్ మహాసభల పోస్టర్లను ఆవిష్క రించారు. కార్యక్రమంలో జీసీ కోశాధికారి టైటస్ రాజేందర్. మైనార్టీ నాయ కుడు హనీఫ్ అహ్మద్, దాసరి సుందర్, దాసరి శామ్యూల్, ప్రసాద్ బాబు, ఈజే మనోహర్, శ్రీధర్, జాన్సన్, డీఆర్ వి ప్రసాదరావు, సైమన్స్, ఆర్.జాన్, సునీల్, విజయ్ భాస్కర్, ప్రేమాజ్, జె.ప్రభాకర్, విజయభూషణం, పాల్గొన్నారు.

## ఓటింగ్ లో యువత చురుకుగా పాల్గొనాలి

- ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో సింపోజియం
- జిల్లా స్వీప్ నోడల్ అధికారి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

వచ్చే పార్లమెంటు ఎన్నికలలో యువత ఓటింగ్ లో చురుకుగా పాల్గొనాలని నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ యువతకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్ టీ ఆర్ డిగ్రీ కళాశాలలో స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్ర మాల్లో భాగంగా, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సింపోజియం కార్యక్రమం నిర్వహించారు.ఓటర్ చైతన్యంకోసం విద్యార్థులు, నూతన ఓటర్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటర్లలో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందించిందని , 18 సం. దాటిన ప్రతీ వారందరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని అన్నారు. "ఎన్నికల పర్వం, దేశానికి గర్వం" అనే నినాదంతో విద్యార్థులు, వాలంటీర్లు ఎన్నికల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. "ఓటు వజ్రాయుధమన్నారు. ఓటును ఆయుధంగా వాడుకొనే ప్రజలే ప్రభువులని" సందేశమిచ్చిన బీ.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకిచ్చిన ప్రజాస్వామిక హక్కులను గుర్తు చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ , లైబ్రేరియన్ అంజనేయులు,అధ్యాపకురాలుపుష్పలత సిబ్బంది పర్యవేక్షక బృందం పాల్గొన్నారు.



# మక్తల్ ,నారాయణపేట ప్రజల నెరవేరిన కల

- డీకే అరుణ మంత్రిగా ఉన్నప్పుడు సైనిక పాఠశాల ను ఎందుకు తీసుకురాలేదు
- 75 సంవత్సరాల తర్వాత సీఎం కుర్చీ మీద పాలమూరు బిడ్డ
- పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీ చంద్ర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి









నవతెలంగాణ -నారాయణపేట టౌన్

దశాబ్ద కాలం పాటు మక్తల్ నారాయణపేట కొడంగల్ ప్రాంతాలకు సాగునీరిచ్చే ప్రాజెక్టు ఎందుకు తీసుకురాలేదు. డీకే అరుణ మంత్రిగా ఉన్నప్పుడు సైనిక పాఠశాలలు ఎందుకు ఏర్పాటు చేయలేదని పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీచంద్రెడ్డి ప్రశ్నించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన జన జాతర సభలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 సంవత్సరాల తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి కూర్చోవడం సంతోషకర పరిణామన్నారు. నిజంగానే బి ఆర్ ఎస్ కు చిత్తశుద్ధి ఉంటే జయమ్మ ధన్వాడ పెద్ద చెరువును ఎందుకు నింపలేదని వారు ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో చేనేత వృత్తి మీద ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తున్నారని వీరి ఉపాధి కోసం చేనేత పార్కును ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ అభ్యర్థిగా నేను గెలిస్తే చేనేత రంగాన్ని ఉపాధి రంగ మారుస్తానని హామీ ఇచ్చారు. పదేళ్ల కాలంలో సిరిసిల్ల సిద్దిపేట మెదక్ నియోజకవర్గం మాదిరిగా మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆది నాయకులు గుడి కడతామంటూ శ్రీరామ జపం చేయడం వల్ల పేద ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. అందుకే మన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే కొడంగల్ మక్తల్ ప్రాంతాలకు ఐదు వేలకోట్ల తో ఒక శంకుస్థాపనలు చేయడం సంతోషకరమన్నారు. మతమౌఢ్య పరిపాలన కొనసాగిస్తున్న మోడీకి కనువిప్పు జరిగేలా తెలంగాణ ప్రజల తీర్పు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మూడు నెలల కాలంలో 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్దే అని గుర్తు చేశారు. శాసనసభ ఎన్నికలు సెమీ ఫనల్ కాగా పార్లమెంట్ ఎన్నికలు ఫైనల్ లో విజయం సాధించాలని లక్ష్యంతో కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కెసిఆర్ ను గద్దె దించిన దమ్మున్న నాయకుడు మన రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం మనందరి అదృష్టం అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులన్ని కమిషన్ల కోసం తప్ప తాగునీటిని ఇవ్వడానికి కాదని ఆయన అన్నారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ పాలమూరుకు చుక్క నీరు ఇవ్వలేదని ఆయన అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మొదట ఏర్పడిన నారాయణపేట మున్సిపాలిటీలో అంతర్గత డ్రైనేజీ కోసం చర్యలు తీసు కుంటా మని భరోసా ఇచ్చారు. తెలంగాణలో టిఆర్ఎస్ జాకిపెట్టిన లేవదని బిజెపిని ఈ ప్రాంత ప్రజలు ఏనాడు ఆదరించాలని ఆయన గుర్తు చేశారు. రంగుల కనుకట్టు రాజకీయాలు ఈ ప్రాంత ప్రజలకు రుచింపవని ఆయన తెలిపారు. మనువాద రాజకీ యాలకు కాలం చెల్లిందని ప్రజాస్వామ్యబద్ధంగా శాస్త్రీయ పాలనకు ప్రజలు ఆమోదం తెలుపుతారని గుర్తు చేశారు. 1,30,000 ఎకరాలకు సాగునీరు అందించే నారాయణపేట కొడంగల్ మక్తల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు.బీఆర్ఎస్, బీజేపీని ఓడించి తెలంగాణలో 15 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, శ్రీహరి, ఏన్నం శ్రీనివాసరెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, కసిరెడ్డి నారాయ ణరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వనజ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుడిని ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి
- అభివృద్ధిని చూసి ఓటెయ్యండి : శ్రీనివాస్ గౌడ్
- బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశం



నవతెలంగాణ హన్వాడ

నేను ఈ ప్రాంత వాసిని స్థానికుడిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఐదేళ్ల కాలంలో ఏనాడు కనిపించని వ్యక్తి నేడు ఓట్లు అడగడానికి వచ్చాడని అన్నారు తనను పార్లమెంట్ లో కనిపించడని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి అనడం సిగ్గుచేటని అన్నారు పార్లమెంట్లో నేను మాట్లాడిన హాజరు పట్టిక రికార్డులను పరిశీలించాలని అన్నారు నేను పార్లమెంట్లో కనిపించలేదని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు అందుకు మహబూబ్నగర్ క్లాక్ టవర్ చౌరస్తాలో మాట్లాడానికి సిద్ధమా అని అన్నారు ప్రజలకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేని నీవు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడగడానికి ఎలా వస్తున్నావ్ అని మండిపడ్డారు షాద్‌నగర్ ఏరియాలో నా కంపెనీలు ఉన్నాయని అందులో 4000 మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు నేను ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని తెలంగాణ తెచ్చిన పార్టీలో ఉండి కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు నన్ను గెలిపిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు

### ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు పట్టణానికి హన్వాడ మండలం దగ్గరగా ఉన్న ఇలాంటి అభివృద్ధి నేర్చుకోలేదని అన్నారు నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత రెండు బాలికల గురుకుల పాఠశాలలను తీసు కొచ్చానని ఎస్సీ హాస్టల్ ను కస్తూర్బా పాఠశాలను తీసుకొచ్చానని అన్నారు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ను ఏర్పాటు చేసేందుకు జీవో తీసుకువచ్చానని ఎన్నికల నిబంధన ఉన్నందున పనులు ప్రారంభించలేదని అన్నారు రానున్న రోజుల్లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని అన్నారు షాద్నగర్ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ మక్తల్ శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తొలి శాసనసభ్యులుగా ఎంతో గర్విస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు అభివృద్ధి చేశామని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిజమైన నిజమైన కార్యకర్తలుగా గుర్తింపు ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ మాజీ జెడ్పిటిస నరేందర్ సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ వైసీపీ లక్ష్మి నాయకులు హరిచందర్ జంబులయ్య కొండ లక్ష్మయ్య కొండ బాలయ్య మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు

## పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నవతెలంగాణ-హన్వాడ

మండల కేంద్రంలో శక్తి బూతు లెవెల్ కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నాయ కురాలు జైశ్రీ హాజరై మాటా డారు. గ్రామాలల్లో ఇంటింటికి వెళ్లి అభివృద్ధిని వివరించా లన్నారు. దేశం రక్షణ పొందా లంటే మళ్ళీ మోడీ ప్రధాని కావాలన్నారు.కార్యక్రమంలో బూత్ స్థాయి ఇంచార్జ్ లింగన్న రమేష్ వెంకటయ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాలకు బేబక్క డిజిటల్ టీవీ అందజేత

- మరిన్ని పాఠశాలలకు డిజిటల్ టీవీలను అందజేస్తా
- ప్రముఖ సింగర్ బేబక్క
- బేబక్కను సన్మానం

నవ తెలంగాణ- బాలానగర్

డిజిటల్ పద్ధతిలో విద్యార్థులకు విద్యా బోధన చేస్తే చదువుపై వారికి మరింత ఆసక్తి పెరుగుతుందని, డిజిటల్ క్లాసుల ద్వారా ప్రతి అంశం విద్యార్థులు సులువుగా అర్థం చేసుకోగలుగుతారని ప్రముఖ సింగర్, బేబక్క ఫౌండేషన్ ఫౌండర్ మాధవి నెక్కంటి పేర్కొన్నారు. సోమవారం రాజాపూర్ మండ లంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల కు ఆమె డిజిటల్ టీవీని అంద జేశారు.ఈ సందర్భంగా బేబక్క మాట్లాడుతూ డిజిటల్ తరగతుల వల్ల విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరిగు తుందన్నారు. విద్యార్థులు చదువుపట్ల ఆసక్తి పెంచు కునేం దుకు ఈ డిజిటల్ టీవీలను బహుకరించేందుకు ముం దుకు వచ్చినట్లు ఆమె తెలిపారు.బేబక్క ఫౌండేషన్ ద్వారా కేవలం గుండ్ల పొట్లపల్లి గ్రామ పాఠశాలకే కాకుండా జడ్చర్ల నియోజకవర్గంలోని మరిన్ని పాఠ శాలలకు ఈ డిజిటల్ టీవీలను అందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రోత్సా హం మేరకు, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారా యణ నాయక్ సూచన మేరకు ఈ డిజిటల్ టీవీలను అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంతకుముందు విద్యార్థులకు పండ్లు, స్వీట్లు, బిస్కెట్లు బేబక్క పంపిణీ చేశారు.పాఠశాలకు డిజిటల్ టీవీని అందజేయడం పట్ల పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు బేబక్కను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో రంగారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశి కళా రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీత శ్రీనివాస్ నాయక్, గుండ్ల పొట్లపల్లి మాసయ్య, గోవర్ధన్, రాజశేఖర్ రెడ్డి, తిరుపతి, శంకరయ్య, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్**



**ఆత్మకూర్ :** కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ డిమాండ్ చేశారు. సోమ వారం అమరచింత ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ పని ప్రదేశంలో టెంట్ సౌకర్యం, నీటి వసతి ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందు బాటులో ఉంచాలన్నారు. వారంవారం పేస్లిప్పులు ఇవ్వాలని, పనిముట్లు, పార, తట్ట పంపిణీ చేయా లన్నారు. కూలీలకు ఏడాదికి 200 రోజులు వాచర్లకు 300 రోజుల పని దినాలను కల్పించాలన్నారు. కొలతలతో నిమిత్తం లేకుండా రోజు కూలి ఆరు వందలు చెల్లించాలని, ప్రతికూలికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. సాధారణ మరణంకు రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు వర్తింపజే యాలని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్స్‌లు అమలు చేయాలని కోరారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు.అనంతరం ఎంపీడీవో శ్రీనివాసులుకి వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు శంకర్‌రాజు. తిరుమల శ్రీనివాసులు. కురుమన్న.పద్మమ్మ. బక్కే కురుమన్న మోహన్ విజయ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## వామపక్షాల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్**



నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలోని వామపక్షాల జిల్లా సదస్సును బుధవారం ఉదయం 10 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవనంలో నిర్వహించ నున్నామని, ఈ సభకు వామపక్ష నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేటీకరణ విధానాలకు వ్యతి రేకంగా వామపక్షాల జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సీపీఐ రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు బాల్ నరసింహ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కృష్ణ హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం





**ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాలు నందు నేడు మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కార్యచరణ సమావేశం ఉంటుందని కావున మండల పరిధిలోని పట్టణ ,గ్రామాలలోని కాంగ్రెస్ కార్యకర్తలు హాజరుకావాలని మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి సమావేశానికి మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,టి పి సి సి అధికార ప్రతినిధిక కే నాగరాజుగౌడ్, సీతా దయాకర్ రెడ్డి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి ,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, ,జలంధర్ రెడ్డి, ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ కార్యక్రమం

**ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలో సోమవారం ఉదయం అగ్నిమాపక



వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో పబ్లిక్ ప్రదేశాలైన బస్టాండు ,శ్రీరామ్ నగర్ రైల్వే స్టేషన్ నందు అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక కేంద్రం ఇంచార్జి అధికారి వి సంజీవరెడ్డి, సిబ్బంది రాముడు, నర్సిం హారెడ్డి, భానుచందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.

## జన జాతరకు తరలిన నాయకులు



**ఆత్మకూరు :** నారాయణపేటలో సోమవారం జరిగిన జనజాతర సభకు ఆత్మకూరు పట్టణ, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గం యువజన నాయకులు తులసిరాజు ,నాయకులు గడ్డం శ్రీకాంత్, జూరాల మధు, రవికుమార్ ,భాస్కర్ ,కావలి రవి, భాస్కర్, తదితరులు ఉన్నారు.

## అవినీతి,అక్రమాలపై లోకాయుక్తకు ఫిర్యాదు



**వనపర్తి :** వనపర్తి మున్సిపాలిటీ లో గతంలో జరిగిన అవినీతి అక్రమాల పై తెలంగాణ లోకాయుక్త, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడిస్)కు ఫిర్యాదు చేశానని వనపర్తి జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ పై ఒక దినపత్రిక లో వచ్చిన "కాసుల తో కొలువులు " అనే ఒక శీర్షిక ప్రచురి తమైందని ఆయన తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీలోని కొంత మంది ప్రజాప్రతినిధులు,అధికారులు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి గత రెండు సంవత్సరాల కిందట 22 మంది నుంచి ఒక్కొక్కరితో రూ: లక్షలు తీసుకుని హరితహారం భాగంలో ఉద్యోగాలలో చేర్చుకొన్నారు. వారి సేవలను ఉపయోగించుకొని ఇప్పుడు గడువు ముగిసిందని చెప్పి వారికి జీతభత్యాలు చెల్లించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అవినీతి కి కారణమైన అధికారులను, ప్రజా ప్రతినిధుల పై చట్టపరమైన చర్యలు తీసుకోని బాధిత 22 మంది కార్మికులకు న్యాయం చేయాలని లోకాయుక్త, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీలో గతం లో జరిగిన అవినీతి, అక్రమాలకు కారణమైన వారిని చట్టం ముందు నిలబెడతామని వెల్లడించారు.

## ఉగాది పండుగ రోజు వ్యాపార దుకాణాల్లో చోరీ



**పెబ్బేరు :** ఇటీవల ఉగాది పండుగ రోజు అర్ధరాత్రి 9 షాపుల్లో దొంగతనాలకు పాల్పడిన నింది తులను పెబ్బేరు పోలీసులు పట్టు కున్నట్లు కొత్తకోట సీఐ రాంబాబు చెప్పారు. ఈ సందర్భంగా సోమ వారం కొత్తకోట సీఐ రాంబాబు ఎస్సై హరిప్రసాద్? రెడ్డితో కలిసి పెబ్బేరు పోలీస్ స్టేషన్లో ప్రెస్? మీట్? నిర్వహించి వివరాలను వెల్లడించారు. కర్నూల్? జిల్లా కేంద్రం అరోరా నగర్? కు చెందిన శివ తన స్నేహితులైన మరో ముగ్గురు మైనర్లతో కలిసి ఈ చోరీలకు పాల్పడ్డారు అని అన్నారు. ఉగాది పండుగైన మంగళవారం రాత్రి 11.30 గంటల నుంచి పెబ్బేరు టౌన్‌లో 2 స్కూటీలపై రెక్కీ చేసి ఆ రోజు అర్ధరాత్రి 12.30 నుంచి 2.30 గంటల వరకు 4 షాపుల్లో మొబైల్? ఫోన్లు, రెండు ట్యాబ్?లను చోరీ చేశారు. మిగతా షాపుల తాళాలు తెరిచి చోరీ చేసేందుకు ప్రయత్నించారన్నారు. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తు చేస్తుండగా ఈ నెల 15 న సోమవారం తెల్లవారు జామున పోలీసులు పెబ్బేరు బైపాస్? వద్ద వాహనాలు తనిఖీలు? చేస్తుండగా ఓకే బైక్ పై వెళు తుండగా వారిపై అనుమానమొచ్చి వారిని తనిఖీ? చేయగా వారి వద్ద గద్వాల్?, పెబ్బేరులో చోరీ చేసిన రెండు ఐ ఫోన్లు, పోకో, రియల్? మి, ఒప్పో ఫోన్లు, రెండు ట్యాబ్?లు, వాటి విలువ రూ.3.50 లక్షల దాకా ఉంటుంది అన్నారు. రూ.3,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. అనంతరం వారిని స్టేషన్? తరలించి విచారణ చేయగా నిజాలు ఒప్పుకున్నారు అని చెప్పారు. వారి వద్ద నుంచి రెండు స్కూటీలను కూడా స్వాధీనం చేసుకున్నాం అన్నారు. ముగ్గురు మైనర్లను మహబూబ్?నగర్?లోని జువైనల్? కోర్టులో హాజరు పరిచి, శివపైకేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. కేసు త్వరితగతిన ఛేదించినందుకు ఎస్సైని, పోలీసు బృందాన్ని సిఐ రాంబాబు అభినందించారు.

# జలాశయాల్లో ఆగస్టు వరకు సరిపోయే నీరు

**• ప్రతి గ్రామం, మున్సిపాలిటీకి నల్ల ద్వారా తాగునీటి సరఫరా**

**• పంచాయతి రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**





నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ నీరు ఉన్నందున ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీకి నల్లా ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందని పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం జిల్లాలోని జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి సరఫరా పై తెలుసుకునేందుకు వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలను సందర్శించారు. వనపర్తి జిల్లా లోని రామన్ పాడు, గోపాల్ దిన్నె రిజర్వాయర్లలో ఇన్ టేక్ వెల్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఎస్.సి. కృపాకర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్లలో నీటి మట్టం, ఎన్ని రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి, అన్ని ఇంటెక్ వెల్ వద్ద మోటార్లు నడుస్తున్నాయా అనే వివరాలను మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోపాల్ దిన్నె రిజర్వాయర్ వద్ద ముఖ్య కార్యదర్శి మీడియా తో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం వేసవి లో తాగు నీటి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఇందులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు తాగు నీటిపై క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎక్కడ తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలి పారు. అత్యవసరం అయితే ప్రత్యామ్నాయ మార్గాలు బోరు మోటార్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయించే విధంగా ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ పుష్కలమైన తాగునీరు ఉన్నాయని మిషన్ భగీరథ అధికారులు వాటిని క్రమం తప్పకుండా పంపింగ్ చేసి ప్రజలకు అవసరమైన తాగు నీటిని సరఫరా చేయడం పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడా అంతరాయలు లేకుండా వనపర్తి జిల్లాలోని 392 హాబిటేషన్లు, 5 మున్సిపాలిటీలకు నీటి సరఫరా అందించాలని, ఎక్కడైనా సమస్య వస్తె వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి సరఫరాలో ఏ ఒక్క హాబిటేషన్ ఎల్లో, ఆరంజ్ లేదా రెడ్ కేటగిరి లో ఉండడానికి వీల్లేదని, అన్నీ హాబీటేశన్లు గ్రీన్ కేటగిరీ లోనే ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఇంటికి వంద శాతం తాగునీరు అందించడమే మిషన్ భగీరథ లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా చిన్న సమస్య వచ్చి ఒకరోజు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రజలు ఆందోళనకు గురై అపోహలు పడకుండా వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీటి సరఫరా చేయాలని ప్రజలకు నీటి సమస్య ఉండదు అనే భరోసా ఇవ్వాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం దిశగా ఆలోచించి పరిష్కరించాలని, అధికారుల స్థాయిలో కాని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారులను సూచించారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.మిషన్ భగీరథ ఈ. ఎస్ .సీ కృపాకర్ రెడ్డి, సీ. ఈ . చెన్నారెడ్డి, మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్ మోహన్, ఈ. ఈ మేఘా రెడ్డి, జడ్పీ సీఈవో యాదయ్య ఇంచార్జ్ డీ ఆర్ డీ వో నాగేంద్ర,మిషన్ భగీరథ ఏఈ లు, ఇతర అధికారులు ముఖ్య కార్యదర్శి వెంట పాల్గొన్నారు.

## ఆశీర్వాదం ఆశయాలను కొనసాగించాలి

**• వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్**

**• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు**



**వనపర్తి :** ఆశీర్వాదం ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ సూచించారు. కామ్రేడ్ ఆశీర్వాదం వర్ధంతి సభను సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జబ్బార్ మాట్లాడుతూ ఆశీర్వాదం చిన్ననాటి నుంచే వామ పక్ష భావజాలంతో విద్యార్థి దశలోనే అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. వనపర్తి ప్రాంతంతో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వనగంటి ఈశ్వర్, కామ్రేడ్ వన గంటి నాగేశ్వర్ వంటి నాయకులతో కలిసి విద్యార్థుల, కార్మికుల, మహిళల, వర్గ పోరాటాల్లోనూ చురుకైన పాత్ర పోషించి ఉద్యమాలను నిర్మించారన్నారు. ఆనాడు వారు చేసిన కృషి ఫలితంగానే వామపక్షాల వైపు ఎంతోమంది నాయకులు ప్రజా సమస్యలపై పోరాటం చేశారని, అందుకు ఆయన ఎంచుకున్న మార్గమే నిదర్శనం అని తెలిపారు. కుటుంబసభ్యుల బాధ్యతలతో పాటు సమా జంలోని కార్మి కులు, కూలీల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమించారని గుర్తు చేశారు. విద్యార్థిగా, కామ్రేడ్ గా ఉంటూనే న్యాయవాద వృత్తిలోనూ రాణిస్తూ ఎంతోమందికి కేసుల పరిష్కారంలో న్యాయం చేశారని తెలిపారు. ఆయన ఎంచుకున్న మార్గం ప్రజా సమస్యల పరిష్కారమేనన్నారు. చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు నష్టాలను భరించి సన్మార్గంలో నడిచారని తెలిపారు. ఆయన సేవలను ఆశయాలను మార్గదర్శకంగా తీసుకొని నేటి వామపక్ష వాదులంతా ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో పాటు ప్రజా వ్యతిరేక ప్రభుత్వ నిర్ణయాలను తిప్పి కొట్టాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద, కార్మిక వ్యతిరేక ప్రభుత్వమైన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, సిపిఎం నాయకులు మహేష్, బాబు, రాము తదితరులు పాల్గొన్నారు. చిన్ననాటి నుంచి వామపక్ష భావజాలానికి ఆకర్షితుడై విద్యార్థి ఉద్యమాలను మొదలుకొని ఉమ్మడి జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీ పునర్నిర్మాణం, బలోపేతం చేసే వరకు చేసిన సేవలతో కామ్రేడ్ ఆశీర్వాదం ధన్యజీవిగా పేరుందారని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొట్ట ఆంజనేయులు పేర్కొన్నారు. సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ ఈ. ఆశీర్వాదం 24వ వర్ధంతిని కాసింనగర్ రోడ్డులో ఆయన స్తూపం దగ్గర సోమవారం చేరుకొని ఘన నివాళు లర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వి. నాగేశ్వర్, సి పుల్లయ్య, జి మదన్, నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వి నాగేశ్వర్ లు మాట్లాడుతూ ఆశీర్వాదం అమరజీవి అని, ధన్యజీవి అని, ఆయన చనిపోయి 24 సంవత్సరాలు అవు తున్నా ప్రతి సంవత్సరం ఆయన స్తూపం దగ్గరికి వచ్చి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పిస్తు న్నామన్నారు. ఆయన లేని లోటు సీపీఐ(ఎం) పార్టీకి తీరని దన్నారు. ఆశీర్వాదం ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మొట్టమొదటి కార్యదర్శిగా పనిచేశారని, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుల్లో ముఖ్యులని, హైదరాబాదులో పూర్తి కాలం కార్యకర్తగా పని చేశారని చెప్పారు. వనపర్తికి వచ్చి వనపర్తి పట్టణంలో పార్టీ పునర్ని ర్మాణానికి ఎంతో కృషి చేశారన్నారు. పట్టణంలో నిరక్షరాశు లను అక్షరాస్యులుగా మార్చి వారికి రాజకీయ విద్యను అందించి సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలుగా తీర్చిదిద్దారన్నారు. ఆనాటి మొక్కలే నేడు వృక్షంగా తయారై పార్టీకి గట్టి నాయకులుగా, కార్యకర్తలుగా పని చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ. ఆశీర్వాదం వనపర్తి లో అడ్వకేట్ గా ఉంటూనే పార్టీ డివిజన్ కమిటీ సభ్యులుగా ఎంతో సేవలు అందిం చారన్నారు. అంకితభావంతో పనిచే శారని సామాజిక న్యాయం కోసం - మతోన్మాదానికి వ్యతిరేకంగా మత



మతసామరస్యం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ ఆశీర్వాదం కు ఇచ్చే నిజమైన నివాళి మతోన్మాద బీజేపీని నేటి పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలన్నారు .ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, దళిత వాడ శాఖ కార్యదర్శి గంధం గట్టయ్య, సీపీఐ(ఎం) నాయకులు గుజ్జుల బాల స్వామి, సీ పుల్లయ్య, నంది మల్ల రా ములు, ఎం. మన్యం, డీ. బాలరాజు, మద్దిలేటి, ఎల్ల య్య డీ. ఆంజనేయులు, బీ. కురుమయ్య, గొర్ల భాస్కర్, కుమార్, అంజి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ తాగునీరందించడమే లక్ష్యం

**• పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**

నవ తెలంగాణ : వీపనగండ్ల

ప్రతి ఇంటికి 100% త్రాగునీరు అందించడమే మిషన్ భగీరథ లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. మండల పరిధిలోని గోపాల్దిన్నె రిజర్వాయర్ ను, ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ ఎస్ సి కృపాకర్ రెడ్డిలతోపాటు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి గద్వాల జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వలు త్రాగునీటి సరఫరా పై తెలుసుకునేందుకు పరిశీలించడం జరిగిందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అందులో భాగంగానే అన్ని జిల్లా కలెక్టర్లకు తాగునీటిపై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకు నేందుకు ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చర్యలు అధికారులు తీసుకుం టున్నారని అన్నారు .అవసరమైతే ప్రత్యన్మయ మార్గాల బోరు మోటర్ల ద్వారా సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జలాశయాల్లో నీరు పుష్కలంగా ఉందని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. మిషన్ భగీరథ అధికారులు క్రమం తప్పకుండా పంపింగ్ చేసి ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్య వస్తే తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అధికారుల స్థాయిలో కానీ పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. నీటి సరఫరా పై సరైన వివరాలు అందించ కపోవడంతో డిపిఓ రమణమూర్తి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మిషన్ భగీరథ ఎస్ ఈ జగన్మోహన్ ఈ ఈ మెగా రెడ్డి జెడ్పి సీఈవో యాదయ్య, ఇన్చార్జి డి ఆర్ డి ఓ నాగేంద్ర తాసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివా సరావు, జూరాల, మిషన్ భగీరథ ఏఈలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

**ఆత్మకూరు:** సోమవారం ఉదయం ఆత్మకూరు పట్టణ శివారులోని రామన్ పాడు రిజర్వాయర్ నుండి మండల పరిధిలోని 12 గ్రామాలకు నీరు అందించే పంప్ హౌస్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి





సందీప్ కుమార్ సుల్తానియా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్ సంచిత గంగవర్, మిషన్ భగీరథ ఏఈ కృపాకర్ రెడ్డి తో కలిసి రావడం జరిగింది .ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి కి కలెక్టర్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పంప్ హౌస్ లో పరిశీలించారు. పంప్ హౌస్ కు వస్తున్న నీటిని పరిశీలించారు. రిజర్వాయర్ లోని నీటిమట్టము ,ఎన్ని రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి ,అని ఇంటెక్ లెవల్ వద్ద మోటర్లు నడుస్తున్నాయని వివరాలను మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు .రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఇందులో భాగంగా అన్ని జిల్లా కలెక్టర్లకు తాగినీటిపై క్షేత్ర స్థాయిలో పరిస్థితిలో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అత్యవసరమైతే ప్రత్యామ్యాయ మార్గాలు బోర్లు, మోటర్ల ద్వారా త్రాగనీరు సరఫరా చేయించే విధంగా ఇప్పటికే ముందస్తు చర్యలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు .వనపర్తి జిల్లాలో క్రమం తప్పకుండా త్రాగునీరు పంపించేసి ప్రజలకు అవసరమైన త్రాగునీటిని సరఫరాపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఏ ఒక్క హ్యాబిటేషన్ ఎల్లో ,ఆరంజ్, రెడ్ ,కేటగిరీలో రావడానికి వీలులేదని ,అన్ని హ్యాబిటేషన్లో గ్రీన్ కేటగిరీలోనే ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి వంద శాంతం తాగునీరు అందించడమే మిషన్ భగీరథ లక్షమని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు మ్యాప్ ద్వారా రిజర్వాయర్లకి నేటి వచ్చే మార్గాలను నీటి నిలువ సరఫరా గురించి కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎక్కడైనా ఎప్పుడైనా నీటి సమస్య వచ్చి ఒకరోజు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రజలు ఆందోళనకు గురి అపోహలు పడకుండా వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీటి సరఫరా చేయాలని ప్రజలకు నీటి సమస్య ఉండదు అనే భరోసా ఇవ్వాలని సూచించారు .అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నీటి సరఫరాల్లో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం దిశగా ఆలోచించి పరిష్కరించాలని అధికారులు స్థాయిలో కానీ పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారులను సూచించారు .అదేవిధంగా విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నీటి సరఫరాపై సరైన వివరాలు అందించకపోవడంతో డిపిఓ రమణమూర్తి పై ముఖ్య కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ కార్యక్ర మంలో మిషన్ భగీరథ ఈఎంసి కృపాకర్ రెడ్డి, సీఈ చిన్నారెడ్డి ,మిషన్ భగీరథ ఎస్ ఈ జగన్మోహన్ ,ఈ ఈ మెగారెడ్డి, జెడ్పి సీఈవో యాదయ్య ,ఇన్చార్జ్ డీఆర్డిఓ నాగేంద్రం ,మిషన్ భగీరథ ఏఈ లు ఇతర అధికారులు, ముఖ్య కార్యదర్శి వెంట ఉన్నారు.



# ఉపాధి హామీ పని దినాలను పెంచాలి

**- జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు**



**పెద్దమందడి :** ఉపాధి హామీ పనిదినాలను పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు కోరారు. సోమవారం మండలంలోని జంగామాయి పల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద జరుగుతున్న ఉపాధి పని ప్రదేశంను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలు వ్యవ సాయ కార్మిక సంఘం నాయకుల దృష్టికి తీసుకొచ్చిన ప్రధానమైన సమస్యలు, ఉపాధి పనులు ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తయిన కూడా జాబు కార్డుకు పని దినాలు పెంచడం లేదని, నిత్యవసర వస్తువులేమో మూడంతల రేట్లు పైబడి పెరిగిన, కూలి రేట్లు మాత్రం పెంచడం లేదని, ఈ కొలతలతో ముడిపెట్టి ఇస్తున్న కూలి కేవలం 300 రూపాయలు మాత్రమేనాని, ఇంత తీవ్ర ఎండల్లో నేల గట్టి పడి పోవడం మూలంగా నేల తెగడం లేదని, మాకు కూలి కేవలము 120 నుంచి 150 రూపాయలే నాలుగు గంటలు పని చేస్తే వస్తున్నాయని పేర్కొన్నారు. 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో పనిచేస్తున్న, గతంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ తొలగించడం తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వం ఇప్పటికీ ఏడు వారాలు పనిచేసినా,మా కూలీలకు కూలీ డబ్బులు జమ చేయలేదని , పేస్లిప్పులు కూడా ఇవ్వలేదు అని, కూలీల ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము గత సౌకర్యాలని కూడా పూర్తి ఎత్తివేయడం తీవ్ర అన్యాయం చేసిందని, గతంలో సమ్మర్ అలవెన్స్ ఇచ్చేదని, 15 రోజులకో మారు కూలి డబ్బులు జమ చేయడం మానుకోవడం, డబ్బులు ఇవ్వకుండా, పనిముట్లు ఇవ్వకుండా కూలీల కడుపు కొట్టి, పాలకుల కడుపు నింపుతా ఉంది బిజెపి ప్రభుత్వం అని వారు ద్వాజమేత్యారు. కనీసము కూలీ డబ్బులను కూడా 15 రోజుల్లో ఇవ్వలేని దుస్థితికి తీసుకొచ్చింది బిజెపి ప్రభుత్వం అని వారన్నారు. నిత్యవసర వస్తువులను మాత్రమే ప్రతి మూడు నెలలకు, ఆరు నెలలకు పెంచుతా ఉంది కాని కూలీని 600 రూపాయలకు పెంచమంటే, పెడచెవిన పెట్టి, చోద్యం చూస్తుందన్నారు. 18 సంవత్సరాల కిందట వందరోజుల పని ప్రారంభమైతే పని దినాలు పెంచమని కూలీలు ఒత్తిడి తెచ్చిన కూడా మొండి ప్రభుత్వాలు కూలీ రేట్లు, పని దినాలు పెంచడం లేదని వారన్నారు. కాబట్టి ఈ మొండి ప్రభుత్వం ఈ వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 100 రోజుల నుంచి 200 రోజులకు పనిదినాలు పెంచాలి లేదా ప్రతి కూలికి 100 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి 600 రూపాయలు చెలించాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి మరియు పనిముట్లకు మరియు త్రాగునీరుకు రవాణాకు గతం మాదిరిగానే డబ్బులు ఇవ్వాలని వారు ప్రభుత్వని డిమాండ్ చేసారు. కూలీల పట్ల ఇంత మొండిగా వ్యవహరిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి పుట్టగతులు లేకుండా కూలీలు చేస్తారని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి హెచ్చరిక చేసారు.

# నవతెలంగాణ

3

సమగ్ర తెలుగు దినపత్రిక

# నాగర్‌కర్నూల్

మంగళవారం | ఏప్రిల్ 16, 2024 | www.navatelangana.com


## రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలో సోమవారం అసంపూర్తిగా మిగిలిపోయిన బీటి రోడ్డు పనులను నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ సమీపంలోని మలుపు నుండి భగీరథ నీటి ట్యాంక్ వరకు గతంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా ఐదు కోట్లు మంజూరు చేయించి రోడ్డు విస్తరణ డివైడర్ పనులు ప్రారంభించారు. కంకర పరిచి వదిలేయడంతో ఎగిసిపడుతున్న కంకర రాళ్లతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని దుమ్ము ధూళితో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పనులకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బహదూర్ దానం బాలరాజ్ మాధవులు ఉస్మాన్ రఊఫ్ లక్ష్మీనారాయణ దేవస్వామి నాగ సాయిలు దామోదర్ రెడ్డి భాస్కర్ గౌడ్ సహదేవ్ వరుణ్ కుమార్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

నవతెలంగాణ - ఉప్పునుంతల

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నేడు జరగనున్న మధ్యాహ్నం 3 గంటలకు ఉప్పునుంతల మండల కేంద్రంలో కొత్త యశోద ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించనున్నట్లు కట్ట అనంతరెడ్డి, రేణయ్య, శేఖర్ గౌడ్ అన్నారు. ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల ముద్దుబిడ్డ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతున్నాట్లు తెలిపారు. మండల స్థాయి సమావేశానికి గ్రామ పార్టీ అధ్యక్షులు,ఎంపీటీసీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్స్,బీఎల్ఏలు ఈ సమావేశానికి హాజరై దిగ్విజయం చేయాలని వారు కోరారు.

## జొన్నల బోగుడ కళాకారిణీ కి జాతీయ నంది అవార్డు.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 33వ జయంతి సందర్భంగా హైదరాబాదు హైదరాబాదులోని త్యాగరాయసభ భవనంలో ఆదివారం తెలంగాణ తెలుగు వెలుగు ఉగాది జాతీయ పురస్కారాలలో పెద్దకొత్తపల్లి మండలం లోని జొన్నల బొగుడ గ్రామానికి చెందిన కవి గాయని, జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి మహిళా నాయకురాలుగా పనిచేసిన జోగు జోతికి సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ డాక్టర్ బొమ్మ ర బోయ కేశవులు, తెలుగు వెలుగు సాహిత్య వేదిక సంస్థ సేవ సమితి వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మయ్య , పోలోజు రాజకుమార్ చేతుల మీదుగా జాతీయ నంది ఆవార్డును అందజేశారని జోగు జ్యోతి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. జోగు జ్యోతిని మండల గ్రామ ప్రజలు మరియు నాయకులు అభినందించారు. జాతీయ నంది అవార్డు అందించిన వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణికి 07 ఫిర్యాదులు

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీసులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ఏడు మంది (07) ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను ఎస్పీ కార్యాలయానికి తగు న్యాయం గురించి -01,భూమి పంచాయతీలు -05, భార్య భర్తల గొడవలు -01 అందజేశారు. అనంతరం ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించినట్లు తెలిపారు.

## ఉపాధి పని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నవతెలంగాణ -తాడూర్

ఉపాధి కూలీలకు పని కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. సోమవారం తాడూరు మండలం పోల్మూర్ గ్రామంలో చెరువులో కట్టపై జరుగుతున్న ఉపాధి కేంద్రాలను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కూలీలు రెండు నెలల పెండింగ్ బిల్లులు పనిచేసిన కూలీ డబ్బులు చెల్లించలేదని వాపోయారు. గ్రామానికి సంబంధించిన కూలీలు గత సంవత్సరం పని చేసిన కూలీ డబ్బులు కూడా రాలేదని వాపోయారు. గతంలో ఉపాధి వేతనం రు 272/- ఉండగా ఏప్రిల్ మాసం నుంచి రు 300/-కు పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా ఏ కూలీ కూడా ప్రభుత్వం ప్రకటించిన కొలతల కారణంగా కనీస వేతనాన్ని పొందలేకపోతున్నారు.ఉపాధి కూలీలకు పని కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో జిల్లా అధికారులు ప్రభుత్వ పెద్దలు విఫలమయ్యారని వాపోయారు.కార్యక్రమంలోరాములు,నాగమణి,లక్ష్మమ్మలక్ష్మయ్య,రామ చంద్రయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో బస్తి బాట

నవతెలంగాణ- అచ్చంపేట

మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ బస్తిబాట నిర్వహించారు. రెండవ వార్డు సాయినగర్ లో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.... వారి సమస్యలను తెలుసుకున్నారు.సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు పాఠశాలను మరమ్మత్తులు చేయించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను త్వరలోనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్లు , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిఖిల్ రెడ్డి భరోసా

నవతెలంగాణ - ఊరుకొండ

అనారోగ్యాలతో అర్ధాంతరంగా మృతి చెందిన బడుగు బలహీన వర్గాల పేద కుటుంబాలకు ద్యాప నిఖిల్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. సోమవారం ఊర్కొండ మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన బొడ్డు కృష్ణమ్మ(50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5వేలు అందజేశారు. అదేవిధంగా మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బూర్గువాని కుంట తండాకు చెందిన నేనావత్ బుజ్జి(45 అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల ద్వారా 5వేలు అందజేశారు. కార్యక్రమంలో వాటం పెంటయ్య, తాడం ఆంజనేయులు, వాటం రాఘవేంద్ర, తాడం వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, వాటం వెంకటయ్య, లోహిత్ రెడ్డి, వాటం మురళి, యాదయ్య, మాజీ సర్పంచ్ జంగమ్మ జంగయ్య, నాయకులు టైగర్ జంగయ్య, తిరుపతయ్య, కవిత రుక్మా రెడ్డి, అలివేలు, ఇద్దయ్యా, మణెమ్మ, బొద్దయ్య, విజయేందర్ రెడ్డి, కుర్వ సత్తయ్య, రామచంద్రయ్య కిట్టు, రమేష్, శేఖర్, బంగారు, రాములు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ- బిజినేపల్లి

కొంతకాలం మనస్థాపంతో బాధపడుతున్న ఇండ్ల నరేందర్ (22) అనే యువకుడు ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఇంట్లో ఉరేస కొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకున్నది. సోమవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మం డలంలోని వట్టెం గ్రామానికి చెందిన మృతుడు కొంతకాలం క్రితం తల్లి చనిపోవడం ఇద్దరు తమ్ముళ్ళు చిన్నవాళ్ళు కావడంతో కుటుంబ భారం మీద పడడంతో హైదారాబాద్ లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ రోజు రోజుకు ఇబ్బంది కావడంతో మనస్థాపంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. మృతుడికి తండ్రి ఇండ్ల రామచంద్రయ్య ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. ఈఘటనపై పోలీసులకు ఏలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

## మొబైల్ షాప్ లో దొంగతనం.!

- షాప్ యజమాని అనిల్

నవతెలంగాణ-నాగర్కర్నూల్ రూరల్( క్రైమ్):- నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు లో ఆదివారం రాత్రి శ్రీ రాఘవేంద్ర మొబైల్ షాప్ లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి, షాపులో ఉన్న కొన్ని వేల రూపాయల విలువైన వస్తువులను దొంగిలించారని, అలాగే విలువైన వస్తు సామాగ్రిని ధ్వంసం చేశారని షాప్ యాజమాని అనిల్ తెలిపారు. యథాలాపంగా సోమవారం షాపును తెరువంగా దొంగతనం జరిగినట్లు బయటపడిందని, ఈ సంఘటనకు సంబంధించిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు షాప్ యజమాని అనిల్ పేర్కొన్నారు.

## పార్టీ జెండాలకు ఎన్నికల నియమావళి వర్తించదా ?

నవతెలంగాణ - ఉప్పునుంతల



రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఎన్నికలు నిష్పక్షికంగా జరిగేందుకు రూపొందించిన నిబంధనలనే ఎన్నికల నియమావళిగా పిలుస్తారు. కానీ పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చి రోజులు గడుస్తున్నా ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామంలో బీటీ రోడ్డు పక్కలా ఉన్న ప్రధాన పార్టీలా జెండాలు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే దగ్గర ఉన్న ముసుగు కాప్పకుండా పార్టీలా జెండాలు ఇప్పటికీ దర్శనం ఇస్తూ బహిరంగంగా కనిపిస్తున్నాయి. మరి ఈ జెండాలకు ఎన్నికల నియామవళి వర్తించదా, ఎన్నికలవేళ అధికారుల పర్యవేక్షణ గ్రామాలలో పర్యవేక్షణ ఉన్నట్లా లేనట్లా అన్నట్లుంది. మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ ఉన్న పార్టీ జెండాలను ముసుగు లేకపోవడంతో అప్పుడు వార్త లో ప్రచురించగా స్పందించి ముసుగు తొడిగారు. అదే సీన్ ఇప్పుడు మళ్లీ దర్శనమిస్తూ కనిపిస్తున్నాయి.

## కృష్ణా నది, కోతిగుండం శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను పరిశీలన

- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా

నవ తెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు ఉదయ్ కుమార్, తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఉన్నతాధి కారులతో కలిసి సోమవారం సందీప్ కుమార్ సుల్తానియా రిజర్వాయర్లో నీటిలభ్యతను పరిశీలించారు. కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్ కోతి గుండం వద్ద నీటి నిలువలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి నీటి లభ్యత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ....వేసవి లో జిల్లా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా నీటిని ఎత్తిపోతలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ నాగర్ కర్నూలు జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు తీసుకున్న చర్యలను ఆయనకు వివరించారు.ఆయన వెంట మిషన్ భగీరథ అధికారులు తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి :కలెక్టర్

వేసవి సెలవులు ముగిసేలోగా నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై సోమవారం ఐడిఓసి కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో 839 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు ద్వారా మంజూరు అయిన పనులు అన్నిటికి అంచనాలు రూపొందించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

ఈ నెల22 వ తేదీ నుండి 24వ తెదీవరకు జరిగే సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డి. ఎఫ్. ఓ రోహిత్ గోపిడి, ఇతర జిల్లా అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ ఉదయ్ కుమార్ జాతర ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు లేకుండా భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సారి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అందుకు తగ్గట్టు ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ నుండి 22 వతేదీ నుంచి 24వ తేదీ వరకు 3 రోజుల పాటు భక్తులను అనుమతిస్తున్నట్లు తెలిపారు.ఫారహాబాద్ నుండి లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరి ంచాలన్నారు.రాత్రి వేళల్లో నడిచే భక్తులకు ఏలాంటి ఆసౌకర్యం లేకుండా మధ్య మధ్యలో సోలార్ లైట్లును ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, అటవీ పోలీస్ అధికారులు, జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని ఓడిద్దాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ

నవతెలంగాణ- కందనూలు



భారతదేశంలో బిజెపి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని సమాధి చేసే దిశగా బిజెపి పాలన కొనసాగుతుందని, దేశంలోని నవరత్నాల వంటి ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నదని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లేకుండా చేస్తుందని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా సీఐటీయూ కార్యాలయంలో సామాజిక సంఘాలు తెలంగాణ గిరిజన సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ప్రజా సంస్కృతిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ.. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ఈ దేశ ప్రజలకు అనుకూలమైనటువంటి రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని అట్టి రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే ప్రక్రియను బిజెపి ప్రభుత్వం వేగవంతం చేస్తుందని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించకపోతే రాజ్యాంగము కాపాడుకోలేమని వారు అన్నారు. రిజర్వేషన్లు కోల్పోతే సామాజిక న్యాయమే ఉండదని కేంద్ర బిజెపి సర్కార్ నూతన విద్యా విధానం పేరుతో ఉన్నత విద్యకు అట్టడుగు పేదలను, గిరిజన దళిత, బీసీలను దూరం చేసే కుట్రకు బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. నూతన విద్య విధానంలో రిజర్వేషన్లు ఉండవు మేనేజ్మెంట్ కోటలోనే ప్రతి ఒక్కరు చేరాల్సింది కోట్ల రూపాయలు ఉన్నవారే ఉన్నత చదువులు చదువుకునే విధంగా విద్యా విధానంలో మార్పులు తీసుకోరావడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం పదేళ్ల కాలంలో బడుగు బలహీన వర్గాలు దళిత ,గిరిజనుల పైన 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు పెరిగాయని ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా అభద్రతతో జీవిస్తున్నారని వారు అన్నారు.తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్‌లి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతం ప్రతిపాదికంగా దేశాన్ని ఏలాలని చూస్తుంది రాజ్యాంగం స్థానంలో మనస్మృతిని అమలు చేయచూస్తుంది మరోసారి ఎన్నికైతే మతం తప్ప ప్రజాస్వామ్యం లౌకికతత్వం ఫెడరలిజం సామాజిక న్యాయం ఇవేవీ ఉండవని వారు అన్నారు కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఏపీ మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కాశన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరిసరాములు సామాజిక సంఘాల నాయకులు నరసింహ నాగరాజు, బాలయ్య, క్రాంతి కుమార్, భాస్కర్ ,అశోక్ ,శివ వర్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అందుబాటులో ఉండి సేవ చేస్తా..!

- బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ -కల్వకుర్తి



నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో సోమవారం ఉదయం 6 గంటలకు ఆయన మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ తో మాట్లాడి ఈ ప్రాంతంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా తదితర ప్రాంతాలలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. టీ కొట్టు వద్ద స్థానిక నాయకులతో కలిసి టీ తాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోతే ఈ ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబడి పోతుందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవా చేసే వ్యక్తులకు ఓటు వేయాలని ఆయన కోరారు. స్థానికేతరులు జిల్లా ప్రజల పైన పెత్తనం చేయాలని చూస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ సీట్లు సాధిస్తామని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పది ఏళ్ల కాలంలో అప్పులు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని నరేంద్ర మోడీ చూస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధానమంత్రి అయితే దేశం లో నిరంకుశం అరాచకం పెరిగిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేధావులు, విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన దీమా మిత్ర చేశారు. ఒకసారి అవకాశం ఇచ్చి చూడండి ప్రజా ప్రతినిధులు ఎలా ఉండాలో నేను చేసి చూపిస్తానని చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సత్యం, పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య, స్వేరోస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్, కౌన్సిలర్ సైదులు గౌడ్, మనోహర్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే సత్తా కాంగ్రెస్‌కే ..

నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



సోమవారం మండల కేంద్రం నుండి కొల్లాపూర్ వెళుతున్న నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణ,, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చబోతు శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ కేంద్రంలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీయే అని , భారత ప్రధాని రాహుల్ గాంధీ యేనని ఆయన అన్నారు. అందుకోసం రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు కానుకగా ఇచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి చూపిందని ఇచ్చిన మాట నిలబెట్టుకునేది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. మళ్లీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి బడుగు బలహీన వర్గాల ప్రజలను అణగదొక్కుతుందన్నారు. రిజర్వేషన్లను లేకుండా చేస్తుందని, గాంధీజీ అంబేద్కర్ కలలుగన్న కలలను మిగిలి పోతాయని ఆయన గుర్తు చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చబోతు శంకర్యులు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికులు పనిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లిపెద్దకొత్తపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య,మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చపోతు శంకర్, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు,మైసమ్మ పూజారి, బొల్లె ఈశ్వరయ్య, జనంపల్లి వెంకటరెడ్డి,నక్కలపల్లి గ్రామ వార్డు మెంబర్స్ ముట్టే కుర్మయ్య,చింతకుంటభాస్కర్,మొట్టే శేఖర్, శివకుమార్, రమేష్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చేస్తాం

- డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని.. ముచ్చర్లపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను తెలుసుకొని వెంటనే ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వ నిధులతో రెండు బోర్లు డ్రిల్లింగ్ చేయించి తాగునీటి సమస్య పరిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముచ్చర్లపల్లి గ్రామ ప్రజలు తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముచ్చర్లపల్లి మాజీ సర్పంచ్ వీ రెడ్డి పర్వత రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార జంగయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దార రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నీరటి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుడుముల రవీందర్ రెడ్డి, మారుపాకుల రాఘవేందర్ గౌడ్, దారా వెంకటయ్య, గుండాల చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు యాదవ్, దార రమేష్, ఆంజనేయులు, శివకృష్ణ, నితీష్ గౌడ్, శివకుమార్, నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చురామకృష్ణ జన్మదిన వేడుకలు..

నవ తెలంగాణ వెల్దండ

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నీ కలసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఏ సి సి కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి , బచ్చు రామకృష్ణ కు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సంజీవ్ యాదవ్, షాన్వాస్ ఖాన్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం..

నవ తెలంగాణ- వెల్దండ

నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల లా కలసి పని చేద్దామని చేరుకూర్ మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహుజనులకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తన ఆరు సంవత్సరాల అత్యున్నత పదవిని తృణప్రాయంగా వదిలిపెట్టి బహుజనులకు సేవ చేయాలనే దృఢ సంకల్పం ఉన్నబహుజన మేధావి అయిన రిటైర్డ్ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంతానికి ఎంతో మేలు జరుగే అవకాశం ఉందనీ ఆయన అన్నారు. నిరంతరం బహుజనుల మేలుకోరే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చట్టసభలకు పంపిస్తే ఈ ప్రాంతానికి , దేశానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తగుళ్ల కొండల్ యాదవ్, ఈదులపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి

నవ తెలంగాణ- వంగూరు

వంగూరు మండల పరిధిలోని గ్రామాలలో ఉపాధి కూలీలు గత రెండు నెలలుగా పని చేస్తున్న నేటికి కూడా బిల్లులు రావడంలేదని, పని ప్రదేశంలో కనీస వసతులు కూడా కల్పించకుండా సంబంధిత అధికారులు కూలీలతో చెలగాటమాడుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, చింతా ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బి బాలస్వామి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేశారు .ఎర్రటి ఎండలో కూలీలు పని చేస్తుంటే కనీసం మంచినీళ్ల కూడా పెట్టని ప్రభుత్వ యంత్రాంగం కూలీలకు ఏం రక్షణ కల్పిస్తుందని అన్నారు. అదేవిధంగా నీడ కోసం టెంటు గాని పనిముట్లు గాని మెడికల్ కిట్టు, ప్రయాణం సౌకర్యం కల్పించకుండా అధికారులు కూలీల పట్ల నిమ్మక నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎండాకాలంలో పనులు చేసి వడగాలు తట్టుకోలేక జిల్లాలో అక్కడక్కడ వడదెబ్బ తగిలి మరణిస్తున్న అధికారులు మాత్రం కూలీలకు భద్రత కూడా కల్పించకుండా పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కొలతలతో నిమిత్తం లేకుండా కూలీలకు 300 రూపాయలు వచ్చేటట్లుగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు, 200 పని దినాలు కల్పించాలన్నారు. వడ దెబ్బతో మరణించిన కూలీలకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో పనులు చేస్తున్న సందర్భంగా గాయాలయితే వారికి ప్రభుత్వమే వైద్య ఖర్చు లు భరించి గాయాలు తక్కువ వరకు మస్టర్లో హాజరువేయాలని, అర్హులైన కూలీలకు జాబ్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య ,పెంటయ్య నరసింహ,బాలనారాయణబాలరాజు,జగాలు,నరేష్, ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.

## దేవుని స్థలంలో అక్రమ నిర్మాణాలను ఆపండి

-దండుగుల తిరుపతయ్య.

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూలు మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో వేయి సంవత్సరాల నాటి చోడరాజులు నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ముందున్న కోనేరు స్థలాన్ని కొంతమంది పలుకుబడి గల వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, నిర్మాణాలు చేపడుతున్నారని ఎస్పీ ఆఫీసులో గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. గతంలో దేవాలయం ముందర పవిత్రమైన కోనేరు బావి ఉండేదని భక్తులు దానిలో స్నానమాచరించి దేవుని దర్శనం చేసుకునేవారని తెలిపారు. దేవాలయం ప్రక్కన అర్చక పూజారులు సుందరాచారి, నరసింహాచారి ఇండ్లు ఉన్నవి. గుడి పూజారి నరసింహ చారి ప్రభుత్వ ఉపాధ్యాయుడు. కోనేరు స్థలాన్ని కొంత ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించుకొన్నారని, బలిజ పుల్లయ్య పలుకుబడి గల కొంతమంది కోనేరు ఆవరణ గోడలను ధ్వంసం చేసి, ఆ స్థలంలో కొత్తగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. దేవుని మాన్యాలు గల కొంతమందీ పలికిబడి వ్యక్తులకు గుడి పూజార్ల సహకారంతో నిర్మాణాలు చేపడుతున్నారు. పలు అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్య చర్య తీసుకుని దేశ సంపద సంస్కృతులను కాపాడాలని గ్రామ ప్రజలు భక్తులు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఉచిత శిక్షణ శిబిరం

- నల్లవెల్లి రోడ్డులోని క్రికెట్ అకాడమీ మైదానంలో శిక్షణా శిబిరం
- ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ కందనులు

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి లోని నాగర్ కర్నూల్ క్రికెట్ అకాడమీ మైదానంలో నెలరోజుల పాటు ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శిక్షణ ఇన్చార్జీలు మొహమ్మద్ మోసిన్, సతీష్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు www.hyccricket .org లింకు ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం మోసిన్ 9885401701,సతీష్ 89193 86105 లను ఈ నెంబర్లపై సంప్రదించాలని వారు కోరారు. ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి అని వారు సూచించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేసవి క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాలపై ప్రకటనలు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. ఈనెల 21వ తేదీన ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. నల్లవెల్లి రోడ్డు లోని నాగర్ కర్నూల్ క్రికెట్ అకాడమీ మైదానంలో సంప్రదించాలని వారు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ క్రీడా పట్ల మెలుకువలు నేర్చుకోవాలని మహమ్మద్ మోసిన్ తెలిపారు. క్రికెట్ అభిమానులను ఆయన కోరారు.

## బండారోత్సవాల్లో.. ఎమ్మెల్యే



ఊట్కూర్ : మండలంలోని తిప్రస్ పల్లి, పగిడిమారి గ్రామాలలో సోమ వారం కురువ యా దవుల బండారు ఉత్స వాల సందర్భంగా మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూజలు నిర్వహించారు. ప్రజ లంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యేకు యాదవుల కులపెద్దలు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ



ఊట్కూర్ : మండలంలోని నిడుగుర్తి, లక్మిపల్లి, ఉట్కూర్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం వివిధ పాఠశాలలను సోమవారం మండల విద్యాధికారి వెంక టయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వార్షిక పరీక్షలకు సంబం ధించి తగు సూచనలు చేశారు. వార్షిక పరీక్షలను షెడ్యూల్‌వారీగా ఎప్పటికప్పుడు నిర్వహించి వెంటనే మూల్యాంకనం చేయాలని సూచి ంచారు. విద్యా సంవత్సరం చివరి రోజైన ఈ నెల 23వరకు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి రిపోర్ట్స్ అందిం చాలని అన్నారు. మండల కేంద్రానికి పంపవలసిన రిపోర్ట్‌ను ఆలస్యం చేయకుండా, పొరపాట్లు లేకుండా పంపాలని సూచించారు. అలాగే విద్యార్థులు వేసవి సెలవులను సమర్థవంతంగా ఉపయో గించుకునేలా తల్లిదండ్రుల సమావేశంలో సూచనలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.లక్ష్మారెడ్డి, రవి కుమార్, ఫజల్, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జనజాతర సభకు తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు





మరికల్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనజాతర సభకు మరికల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు. నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు. హస్తం గుర్తుకు ఓటు వేద్దాం వంశీ అన్నను గెలిపిద్దాం, జై పరిణికా రెడ్డి, జై శ్రీహరి, జై శివ కుమార్ రెడ్డి, జై రేవంత్ రెడ్డి, జై వంశన్న, శివకుమార్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ మరికల్ పట్టణం నుంచి కురువ గేరి నుంచి జే మల్లయ్య , నాగరాజు, మహేష్, బసాయపల్లి మల్లేష్, గౌడప్ప వాళ్ళ శీను, జన జాతర సభకు అధిక సంఖ్యలో బయలుదేరారు. అలాగే మండలంలోని ఇబ్రహీం పట్నం, తీలేర్ ,వెంకటాపూర్, పెద్ద చింతకుంట, రాకొండ ,పల్లె గడ్డ , మాధ్వార్, ఎల్లిగండ్ల పసుపుల, అప్పంపల్లి, పూసల్పాడు, ఎగ్లాస్పూర్, జిన్నారం, పసుపుల, ఎలిగేండ్ల, పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, మరికల్ భూ సంరక్షణ కమిటీ సభ్యులు, మైనార్టీ సోదరులు, ముదిరాజ్ సోదరులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువకులు , రేవంత్ రెడ్డి జన జాతర సభకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు.

## కాంగ్రెస్‌లో చేరిక



మక్తల్ : పాతర్‌చెడ్ గ్రామంలోని వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత



ఊట్కూర్ : శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలని మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని జీపీఎస్ పాఠశాలకు వాటర్‌ఫిల్టర్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. వెంకటయ్య , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సురేష్, శిక్షణ ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి, స్వప్న , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జాకిర బేగం, ఉపాధ్యాయ బృందం చంద్రకళ, శశిరేఖ, అనిత, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు .. ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత



ఊట్కూర్ : మండలంలోని పులిమామిడి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధి కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సీనియర్ మేట్‌లతో పాటు కూలీలు పాల్గొన్నారు.

## బీజేపీని గెలిపించండి

- నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగట్టి రాములు

గట్టు : బీజేపీని గెలిపించాలని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగట్టి రాములు కోరారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గట్టు మండల బీజేపీ అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, గద్వాల జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి , రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా మండలం గ్రామాలు నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్ల విడుదల

ధరూరు : శ్రీరామనవమి సందర్భంగా కేటీదొడ్డి మండలం ఇరికిచేడు గ్రామంలో సద్గురు తిక్క వీరప్ప మఠం నందు జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లను జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భగవంత్, బోయ జంగిలప్ప, తండా నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ హోదాకు నోచుకోని పాలమూరు ప్రాజెక్టు

- మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్

కోస్గి : గత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరు నిండు సభలోనే పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చితీరుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపాలిటీలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో పాలమూరు పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలను విపరీతంగా రెక్క ఆడితే డొక్కాడని మధ్య తరగతి ప్రజల డొక్కలను తీర్చుతున్నారని అన్నారు. దేశంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, 10 సంవత్సరాలలో 70 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని అన్నారు. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఒక్కటి కూడా మంజూరు చేయలేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం గుడులను కట్టి అగర్బత్తులపై సైతం జీఎస్టి వేస్తున్న దని , కేసీఆర్ ప్రభుత్వం గుడులు బడులు సైతం కట్టించిందన్నారు. తెలంగాణకు బీజేపీ చేసింది ఏమీ లేదని, ఎన్నికల ప్రచారంలో క్యాలెండర్లు, చిత్రప టాలు చీరలు పంచుతున్నారని గుర్తు చేశారు. కరివేనా రిజర్వాయర్ పూర్తి అయ్యిందని కాలువలు తొవ్వితే కొడంగల్ నియోజకవర్గంలోని 1,20,000 ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అన్నారు. దీ నికి సంబంధించిన టెండర్లను సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రద్దు చేశారని మండిపడ్డారు. 6 గ్యారంటీలు 13 హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ,మొదటి సంతకం 6 గ్యారంటీలపైనే చేసి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డిసెంబర్ 9న 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని రైతులు పండించే ధాన్యాన్ని 2500 రూపాయలకు కొంటామని, వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యే లోపే పదిహేను వేలు తమ ఖాతాలో జమవు తాయని, పింఛన్లు రూ. 4000వేలకు పెంచుతామని,





ప్రభుత్వ ఉద్యోగులు లాగా ఆడబిడ్డలకు ప్రతి నెల ఒకటవ తేదీనే రూ.2500 అందిస్తామని, నిరుద్యోగ భృతి 4 వేలు అందించి తీరుతామని, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు స్కూటీని ఉచితంగా అందిస్తామని మోసం చేశారన్నారు. కేసీఆర్ కిట్లు బంధు అయ్యా యని... తిట్లు చాలయ్యాయని... ఇచ్చిన హామీలను అమలు చేయాలని హితవు పలికారు. ఆడబిడ్డల పెళ్ళికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామన్నా ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంతు నియోజకవర్గంలో ఏ ఒక్కరికైనా వచ్చాయా అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 వేల కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ అందించి, రైతుబంధు రైతు బీమా పెండింగ్ ప్రాజెక్టును సైతం పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండు లక్షల రుణమాఫీ లేదని, 15వేల రూపాయల రైతుబంధు ఇవ్వలేదని, కౌలు రైతులకు 12,000 ఇవ్వలేదని, 24 గంటల విద్యుత్ అమలుకు నోచుకోలేదని, రైతులను పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. హకీంపేట, నల్లచెర్ల, ఎంకేపల్లి గ్రామాలలో ఫార్మాసిటీ కోసం రైతుల భూములను లాక్కుంటే ఊరు కునేది లేదని, మా కార్యకర్తలపై కేసులు పెడితే సహించేది లేదని హెచ్చ రించారు. పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయితే కొడంగల్ రూపురేఖలు మారు తాయని ఓట్లు వేసి రేవంత్‌ను గెలిపించారని కొడంగల్‌లో 50 వేల మెజారిటీ వస్తేనే 5000 కోట్లు మంజూరు చేస్తా నని, మెడికల్ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మాసిటీ కళాశాలను సైతం ప్రారంభ మవుతాయని చెప్పడం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి, దేవర కద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.

## మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- మాజీ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు, మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నడిగడ్డ జలదీక్షకు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిం దన్నారు. ఈ సందర్భంగా నేతలకు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. 10 ఏళ్ల బీజేపీ అధికారంలో ఉందని.. ప్రజలకు ఏం చేసి oదని ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగు తుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి రూ. 500 బోనస్ ఏమైందన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఎక్కడని నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, ఎంపీపీ లు రాజారెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జలదీక్షకు మద్దతు ..**

గట్టు : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని వైఎస్సార్ చౌరస్తాలో చేపట్టిన నడిగడ్డ జలదీక్షకు గట్టు, ఎంపీపీ విజయ్ కుమార్ మద్దతు తెలిపారు. రాబోయే రోజుల్లో గద్వాల నియోజకవర్గంలో నీటి సమస్య రాకుండా ఉండాలంటే జలదీక్షకు మద్దతు తెలుపాలని అన్నారు.

## ముమ్మరంగా ఉపాధి పనులు



ఊట్కూర్ : కొత్తపల్లిలో ముమ్మరంగా ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించారు. గ్రామంలో అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని సీనియర్ మేట్ ఆర్ నరసింహ పేర్కొన్నారు. ఉపాధి పని ప్రదేశంలో వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీల కోసం నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని వారంలో దాదాపు మూడుసార్లు ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపి ణీ చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి కూలీల కోసం పని ప్రదేశంలో నీడ కోసం పేపర్ ఆకులతో షెడ్డు మాదిరిగా తయారు చేసి అందులో ఉపాధి కూలీలు కూర్చొని విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పని ప్రదేశంలో తాగునీటి సౌకర్యం , ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ, ఎండా తీవ్రత ఎక్కువగా ఉండడంతో నీటి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ తదితర సౌకర్యాలు పని ప్రదేశంలో కల్పించడం పట్ల కూలీలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## పెండింగ్ పనులు ప్రారంభించండి

- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్



నవతెలంగాణ వనపర్తి : గత ఎనిమిది నెలలుగా ఆగిపోయిన పలు అభివృద్ధి పనులు వెంటనే కొనసాగించాలని పాత ప్రభుత్వం చేపట్టిన పలు పనులను ఎందుకు ఆపారని, వాటిని వెంటనే ప్రారంభించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆగిపోయిన రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డిలు వెంటనే స్పందించి పనులను కొనసాగించాలని కోరారు. రాజకీయాలలో ఎలక్షన్ వరకు మాత్రమే రాజకీయాలు చేయాలని, ఎలక్షన్ తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, కానీ వనపర్తి లో మాత్రం అన్ని పనులను ఆపేసి రాజకీయం మాత్రమే చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక చల్మారెడ్డి హాస్పిటల్ నుండి పాత యూకో బ్యాంక్ టర్నింగ్ వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న ప్రజలు ఐక్యవేదికను సంప్రదించగా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, ఎస్సీ మానిటరింగ్ సభ్యులు నాగరాజు, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్పాషా, మన రాష్ట్ర దళిత సంఘం నాయకులు గంధం సుమన్ వెళ్ళగా అక్కడే ఉన్న కౌన్సిలర్ బండారు కృష్ణ, ఇతర వార్డు ప్రజలు అందరూ రోడ్డు పక్కల మోటార్ సైకిల్ బండి పై కింద పడ్డ వారిని ఇంటికి తరలిస్తున్న దృశ్యం చూస్తే బాధ కలిగిందన్నారు. వారం రోజులలో రోడ్డు వెడల్పు పనులు మరియు బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించాలని, లేకపోతే జిల్లా కలెక్టర్ కు,ఆపై అధికారులకు, హైదరాబాదులో ఉండే ముఖ్యమంత్రికి, ప్రభుత్వ కార్య దర్శికి వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయిం చుకున్నట్లు తెలిపారు. కనుక రేపటి నుండే రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించాలని, ఇవి కొత్త పనులు కావని, దీనికి ఎలాంటి ఎలక్షన్ కోడ్ అడ్డు రాదని , కనుక ఎలాంటి ప్రకటనలు చేయకుండా పనులు ప్రారంభించాలని వేదిక కోరుతున్నదన్నారు. రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించ కుంటే రాబోవు ఎలక్షన్లలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## ఉపాధి కూలీలకు బాలల హక్కులపై అవగాహన

నవతెలంగాణ వనపర్తి :

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై మహిళ శిశు సంక్షేమ శాఖ వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పానగల్ మండల పరిధిలోని అన్నారం తండాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి సి పి యు సోషల్ వర్కర్ ఎం. నరేందర్ మాట్లాడుతూ బాలలు అంటే 18 ఏళ్లలోపు వారందరినీ బాలల కిందికే పరిగణిస్తారని తెలిపారు. బాల బాలికలందరినీ పనులలో పెట్టకుండా పాఠశాలలకు పంపించాలన్నారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయరాదన్నారు. అలా చట్టవ్యతిరేకంగా ఎవరైనా గుట్టు చప్పుడు కాకుండా చేసిన పిల్లల చదువులు ఆగిపోతాయని, వారి శారీరక ఎదుగుదల ఆగిపోతుందన్నారు. పెళ్లిపై సరైన అవగాహన ఉండదని, గర్భం దాల్చిన తరువాత పుట్టబోయే బేబీ తక్కువ బరువుతో పుట్టడం, ప్రసవం సమయంలో తల్లి బిడ్డ చనిపోయే ప్రమాదం ఉంటుందని వివరించారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టం ( pocso )-2012, పిల్లలపై మాదకద్రవ్యాల ప్రభావం, మంచి స్పర్శ , చేడు స్పర్శ, ప్రేమ పేరుతో పారిపోయే కేసులు, ఆన్లైన్ సైబర్ నేరాలు, స్పాన్సర్షిప్ పథకం అందిస్తున్న విధానం,జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సేవలు చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లు1098,112,100 నెంబర్ల పై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో తమ గ్రామంలో బాల్యవివాహాలు జరిపించమని, ఒకవేళ ఎవరైనా బాల్య వివాహాలు జరిపించిన బాలలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందిస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ అవగాహన కార్యక్రమంలో అన్నారంతండా ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ నాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గట్టు : నిరంతరం, నాణ్యమైన విద్యుత్ సరఫరా కొనసాగించుటలో భాగంగా మంగళవారం నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గట్టు విద్యుత్ ఏఈ చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132కేవీ అయజా సబ్‌స్టేషన్ నుంచి వచ్చేటటువంటి 33కేవీ మిట్టదొడ్డి ఫీడర్ పైన విద్యుత్ తీగలకు తాకుచున్న చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుంది. అలాగే 33/ కె.వి జికె దొడ్డి సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి అరగిద్ద ,అలూరు సబ్‌స్టేషన్ నుండి వచ్చేటువంటి పెంచికలపాడు ఫీడర్ నందు విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలు తొలగించనున్నట్లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 5.00 గంటల వరకు మాచెర్ల సబ్ స్టేషన్ పరిదిలో ఉన్న మాచెర్ల, బల్గెర చెమంఖందొడ్డి, కొత్తపల్లి, మల్లంపల్లి జికె దొడ్డి సబ్‌స్టేషన్ పరిధిలోని అరగిద్ద , ఆలూర్ సబస్టేషన్ పెంచికలపడు గ్రామలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

ఊట్కూర్ : బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని సింగారం చౌరస్తాలో గల నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు మక్తల్ మాజీ శాసన సభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు.. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ శాసన సభ్యులు అంజయ్య యా దవ్, ఎస్. రాజేందర్ రెడ్డి , ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకోవాలని కోరారు.

## దొంగతనాలు జరగకుండా ప్రత్యేక చర్యలు

- జిల్లా అదనపు ఎస్పీ గుణశేఖర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల్ జిల్లా లో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ కె. గుణశేఖర్ అన్నారు. గద్వాల్ పట్ట ణంలో ఏప్రిల్ , మార్చ్ నెలలలో జరిగిన రెండు దొంగతనాలకు సంబందించి ఛేదించిన కేసుల వివరాలను డీఎస్పీ సత్యనారాయణతో కలిసి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో వివరాలూ వెల్లడించారు . ఈ కేసులను ఛేదించడం ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను (గద్వాల్ సిఐ బీమ్ కుమార్, గద్వాల్ ఎస్సై శ్రీనివాస్,) సిబ్బంది (చంద్రయ్య, ఇస్మాయిల్, దామోదర్ రెడ్డి)ని క్యాష్,రివార్డ్ తో అభినందించారు.

## వలస కూలీ కుటుంబాన్ని.. ప్రభుత్వపరంగా ఆదుకోవాలి : సీఐటీయూ

ఊట్కూర్ : కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీలో భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన పెద్దజట్రం గ్రామానికి చెందిన వలస కూలీ నీరటి బాలప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం మండ లంలోని పెద్దజట్రం గ్రామంలో బాధిత కుటుంబాన్ని సందర్శించి, భౌతికకాయంకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరటి బాలప్ప తొమ్మిది నెలల కిందట తన భార్యను ఇద్దరు పిల్లలు కలిసి తన గ్రామానికి చెందిన గుంపుమేస్త్రీ ముష్కె రాము వద్ద రూ. లక్ష 50 వేల తీసుకొని కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ జిల్లాలో భవన నిర్మాణ పనులలో చేరినట్లు పేర్కొన్నారు. గుంపు మేస్త్రీ ముష్కె రాము ఒక్కరికీ నెలకు కేవలం రూ. 5 వేల కూలి కట్టి ,నాణ్యతలేని ఆహారం అందిస్తు , కనీస సౌకర్యాలు లేని ప్రాంతంలో నివాసం ఉంచే వాడని పేర్కొన్నారు. గుంపు మేస్త్రీపై బాండెడ్లేబర్ కింద కేసు బుక్ చేయాలన్నారు. ఏప్రిల్ 13న శనివారం బాధితుడు నీరటి బాలప్ప పనిచేస్తూ ప్రమాదానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి గురై పని ప్రదేశాన్ని భార్య బాలమ్మకు చూపించలేదని, హడావుడిగా శవాన్ని సొంత గ్రామానికి తరలించారన్నారు. పోలీస్ కంప్లైట్ ఇవ్వకుండా , పోస్టుమార్టం చేయకుండా .. వలస కూలీల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని గుంపు మేస్త్రి సంబంధిత కన్స్ట్రక్షన్ కంపెనీ ఎలాంటి సాయం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సరిగ్గా 8 నెలల కిందట ఇదే గ్రామ కు చెందిన వలస కూలీ చన్నప్ప మరణిస్తే గుంపుమేస్త్రి గాని సంబంధిత కన్స్ట్రక్షన్ కంపెనీ ఎలాంటి సాయం ఆ కుటుంబానికి అందించలేదని వాపోయారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి గ్రామంలో వలస కూలీలు, గుంపు మేస్త్రీలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అక్రమంగా కూలీలను తరలిస్తున్న గుంపు మేస్త్రీల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

